క్లుప్తంగా

మండలి చైర్మన్‌ను కలిసిన కొత్త సీఐ



మోషేన్‌రాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న టూటౌన్ సీఐ శ్రీనివాస్

సాక్షి, భీమవరం: శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును నూతనంగా విధులలో చేరిన టూటౌన్ సీఐ గుత్తుల శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మోషేన్‌రాజు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు.

3,261 మంది పెన్షనర్లకు ఈకేవైసీ పూర్తి

సాక్షి, భీమవరం: ప్రభుత్వ ట్రెజరీల ద్వారా పింఛన్ పొందుతున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల్లో 3,261 మందికి ఈకేవైసీ పూర్తి చేసినట్లు భీమవరం సబ్‌ట్రెజరీ ఆఫీసర్ ఎ.రవివర్మ చెప్పారు. వృద్ధాప్యంతో బయటకు రాలేని పెన్షనర్లకు శుక్రవారం ఇంటివద్దనే ఈకేవైసీ చేయించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భీమవరం సబ్‌ట్రెజరీ పరిధిలో 3,571 మందికిగాను 3,261 మందికి ఈకేవైసీ పూర్తి చేశామన్నారు. భవిష్యత్‌లో ఆధార్ ఆధారిత పింఛను చెల్లింపులు ఉంటాయని, అందువల్ల ఆధార్‌కు ఫోన్ నంబర్ లింక్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గాతల జేమ్స్, కంప్యూటర్ ఆపరేటర్ భాస్కరరావు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం చినఅమిరం గ్రామస్తులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణనిశాంతవర్మ చెప్పారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కళాశాల అసోసియేషన్, ప్రసాద్ అండ్ కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వైద్యశిబిరంలో అవసరమైన రోగులకు కళ్లజోళ్ల ఉచితంగా అందిస్తామని, వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయ కిట్ల అందజేత



రైతులకు కిట్లు అందజేసిన దృశ్యం

పాలకోడేరు: శృంగవృక్షంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు అధికారులు కిట్లు అందజేశారు. పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న 9 మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం ఈ కిట్ ద్వారా రూ.10 వేల విలువైన వస్తువులని అందిస్తోందన్నారు. ముందుగా రైతులకు నవధాన్యాలు కిట్టు, కిచెన్ గార్డెన్ విత్తనాల ప్యాకెట్లను సర్పంచ్ జంగం సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్ కలిదిండి ఆనందరాజు, డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ అరుణ్‌కుమారి చేతుల మీదగా పంపిణీ చేశారు. మండలి ఇంచార్జ్ రవికుమార్, ఎల్ టు దుర్గారావు, ఐసీఆర్‌పీ శ్రీకళ, అప్పారావు పాటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

డీఎన్నార్ విద్యార్థులకు ఉద్యోగాలు

సాక్షి, భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల విద్యార్థులకు హెట్రోడగ్స్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్‌ల్లో 34 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు దక్కించుకోవడం అభినందనీయమని కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు అన్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా తమ కళాశాలలో క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహిస్తుండగా అనేకమంది ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. తమ కళాశాలలో ఉత్తమ విద్యనందించడమేగాక ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి, పి.రామకృష్ణంరాజు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎండీ శిరాజ్, పి.శిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

కాళ్ల: అత్తింట్లో వేధింపులు తాళలేక ఓ వివాహిత పోలీసులను ఆశ్రయించింది. వివరాలిలా ఉన్నాయి. అత్త, బావ, ఆడపడుచు ఇంట్లోంచి వెళ్లిపొమ్మంటూ వేధిస్తున్నారని పెదఅమిరం గ్రామానికి చెందిన వీ.శాలిని ఫిర్యాదు చేసినట్లు కాళ్ల పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఎస్సై ఎజీఎస్ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అమ్మవారికి వెండి సమర్పణ

భీమవరం అర్బన్: చినఅమిరంలోని శ్రీ ధనుకొండమ్మ అమ్మవారికి వెండి చీర నిమిత్తం దాతలు వంకా సూర్యరావు, లక్ష్మి దంపతులు శుక్రవారం ఆలయ అర్చకులు చందూరి ప్రకాష్ శర్మకు కేజీ 400 గ్రాముల వెండిని అందజేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావడం ఖాయం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- విస్సాకోడేరులో గడపగడపకు మన ప్రభుత్వం



విస్సాకోడేరులో ఓ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న పీవీఎల్

పాలకోడేరు: ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరని, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రజలే చెబుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఆయన విస్సాకోడేరు సచివాలయం–2లో మూడో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు జగనన్న పథకాలతో సంతృప్తిగా ఉన్నారన్నారు. గ్రామంలోని సచివాలయం–2 పరిధిలో ఎక్కువ మంది చిన్నారులు బడికి వెళ్లి చదువుకుంటున్నారని, వారందరికీ అమ్మ ఒడి పథకంలో నగదు సాయం అందిందని, దీంతో వారు సంతోషంగా ఉన్నారన్నారు. జగనన్న మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను అమలు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు ఇబ్బందులకు గురైన పరిస్థితులు ఉంటే ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుంటామని, ప్రజలందరూ ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. వన్నె అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు, ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, పిన్నమరాజు పృథ్వీరాజు, ఉప సర్పంచ్ కందుల నాగరాజు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, డాక్టర్ డీఆర్ స్వర్ణలత, సొసైటీ అధ్యక్షుడు గెద్దం జోషి, పిన్నమరాజు సహదేవరాజు, కొత్తపల్లి ప్రవీణ్‌రాజు ఆరేపల్లి శ్రీనివాస్, గంగిరాజు సత్యనారాయణ, కుక్కల వెంకటేశ్వరరావు, బొక్కా రాంబాబు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, సత్యనారాయణ పాల్గొన్నారు.

‘కోపా’ సేవలు ప్రశంసనీయం



భీమవరంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

సాక్షి, భీమవరం: కాపు, తెలగ, ఒంటరి, బలిజ, ఆఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (కోపా) ఆధ్వర్యంలో పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో సుంకర తాతారావు కల్యాణ మండపం నిర్మించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ సిల్వర్ జూబ్లీ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ కలిసి 25 ఏళ్ల క్రితం కల్యాణ మండపం నిర్మించి తక్కువ అద్దెకిస్తున్న కోపా సేవా సమితిని అభినందించారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు యర్రంశెట్టి హరినాథ్, సత్యనారాయణ, దాయాని చంద్రాజీ, త్సవటపల్లి మురళీకృష్ణ, బోణం పాండురంగారావు, ఎస్.సాయి దుర్గాప్రసాద్, తాణాల వెంకటరమణ, మట్లపూడి సత్యనారాయణ, తోట సుబ్బారావు, జీవీఆర్ నాయుడు, కట్రెడ్డి సత్యనారాయణ, కడియం ఈశ్వర్, పావురాల రామ్మోహన్రావు, చాట్రాతి సుబ్బారావు, శేషాద్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

హరిత పశ్చిమ గోదావరిగా తీర్చిదిద్దుదాం



గొల్లవానితిప్ప రోడ్డులో మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్ ప్రశాంతి, చిత్రంలో జేసీ రామ్‌సుందర్‌రెడ్డి



వేంద్ర అగ్రహారంలో మొక్క నాటుతున్న ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, మహిళలు



వాద్రంలో మొక్క నాటుతున్న సర్పంచ్ వెంకటకృష్ణ, కార్యదర్శి నాయుడు

కాళ్ల: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా ఐఏఎస్ అధికారుల సతీమణుల సంఘం ఆధ్వర్యంలో పెదఅమిరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జేసీ రామసుందర్‌రెడ్డి సతీమణి ప్రసన్నతో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా వివిధ శాఖల అధికారులు, ఎన్జీవో సంస్థలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, జాతీయ ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రీన్ ఎర్త్–గ్రీన్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో హరిత పశ్చిమగోదావరి జిల్లాగా రూపురేఖలు మార్చడం కోసం డ్వామా, ఇండస్ట్రీస్, ఎన్జీవోస్, విద్యాసంస్థలు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 50 వేల మొక్కలు నాటేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఒక మొక్కకు ప్రాణం పోస్తే జీవిత కాలం మనకు ఉపయోగపడుతుందన్నారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి ఉద్యమంలా మొక్కలు నాటుతున్నామన్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో మొక్కలు నాటనున్నామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలు రూరల్ ప్రాంతాల్లో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకుని మొక్కలు పెంచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తొలిరోజు జిల్లావ్యాప్తంగా సుమారు 25 వేల మొక్కలు నాటాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, డ్రామా పీడీ ఎస్టీవీ రాజేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, డీఈవో ఆర్.వెంకటరమణ, ఉపాధి హామీ ఏపీడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గొల్లవానితిప్పలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్, జేసీ సతీమణి సి.ప్రసన్నలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. డ్వామా పీడీ ఎస్టీవీ రాజేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఈవో ఆర్ వెంకటరమణ, ఉపాధి హామీ ఏపీడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రకృతిపైనే జీవజాతుల మనుగడ

పాలకోడేరు: సమస్త జీవజాతుల మనుగడ ప్రకృతితోనే ముడిపడి ఉందని ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు వేంద్ర అగ్రహారంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చన్నారు. ఇప్పటికే మానవ తప్పిదాల వల్ల వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాకాలంలో వరదలు ఎక్కువయ్యాయన్నారు. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ పిల్లి చిట్టి జైబాబు మాట్లాడుతూ విస్సాకోడేరులో 400, వేంద్ర అగ్రహారంలో 200 మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీ గంగాధరరావు, సర్పంచ్‌లు కడలి విజయలక్ష్మి, బొల్లా శ్రీనివాస్, చింతపల్లి వెంకటనారాయణ, కడలి సుబ్రహ్మణ్యం, పాలా శ్రీనివాస్, పాలా చిన్న, కడలి వీరబాబు, గేదెల రమణ, బుడితి నాగరాజు, వేణు, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజేష్ రాధ, ఉల్లం స్వాతి, ఐకేపీ కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు కట్టా మాధవి, భారతి, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పర్యావరణంతో ప్రాణ రక్షణ

ఉండి: మంచి పర్యావరణం ప్రాణరక్షగా నిలుస్తుందని మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాంద్రం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 వివిధ రకాల మొక్కలను ఉండి నుంచి వాంద్రం గ్రామ పరిధి వరకు రహదారి వెంబడి నాటారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా బాగున్నాయన్నారు. మొక్కే కదా నాటుతున్నాం అనుకుంటే పొరపాటేనని మొక్క నాటడం ద్వారా భావితరాలకు మంచి భవిష్యత్ అందిస్తున్నామన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం అలవాటుగా మానుకోవాలన్నారు. పండ్ల మొక్కలు, పూల మొక్కలు పెంచితే ఆదాయంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాడంగి యేసు, కార్యదర్శి జేవీటీ నాయుడు, దీసిళ్ల వెంకటరత్నం, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ లంకపల్లి ఒమేగారాజు, ఏపీఎం శేషవేణి పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ లబ్ధి



అనాకోడేరులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు

భీమవరం అర్బన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరడంతో రాష్ట్ర ప్రజలు ఆయనకు అండగా ఉన్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. అనాకోడేరులో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభివృద్ధిని వేగవంతం చేస్తున్నారన్నారు. తాడేరు బ్రిడ్జిని రూ. 2 కోట్ల 36 లక్షలతో నిర్మాణం చేయిస్తున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబులు మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు రూ.22 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్‌లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు సుమారు 15 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారన్నారు. తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, సర్పంచ్ జుత్తిగ కనకదుర్గా వరప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ అల్లూరి రవికుమార్ రాజు, ఎంపీటీసీ సభ్యులు మైనపు వెంకటేశ్వర్లు, తానింకి బంగారి, యర్రంశెట్టి కృష్ణమూర్తి, గూడపాటి మిల్టన్, నామన మహేష్ పాల్గొన్నారు.

వృద్ధులకు రాయితీలు అమలు చేయాలి



సీనియర్ సిటిజన్స్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: జిల్లా వృద్ధుల సంక్షేమ సంఘ సమావేశం పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. అడ్డాల నాగసూర్య సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంపరాల నారాయణమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించాలని, వృద్ధులపై జాతీయ పాలసీని ప్రభుత్వాలు అమలు చేయాలని, వృద్ధుల సంరక్షణ, పర్యవేక్షణ కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. సీనియర్ సిటిజన్‌లకు రైలు ప్రయాణాలలో 50 శాతం రాయితీ పునరుద్ధరించాలని కోరారు. అనంతరం కలెక్టర్, డీఆర్వో, జిల్లా ఎస్పీ, ఆర్టీసీ అధికారులకు వృద్ధుల సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. కుకునూరి రామచంద్రరావు, వీకే రామారావు, కొండా నిర్మల, చిట్టి వెంకయ్య, నల్లం వెంకట కృష్ణ నాగేశ్వరరావు, అందె రంగారావు, బొబ్బిలి బంగారయ్య, బోనం పాండురంగారావు, వంగా నరసింహారావు, ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

‘నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం’



ఉండి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు

ఉండి: మండలంలో రైతులు, వినియోగదారులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ సలహా కమిటీ చైర్మన్, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. ఏడీఏ రాంబాబు ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ పెరిగిన డిమాండ్‌ను బట్టి 24 గంటల విద్యుత్‌ను నిరాటంకంగా అందజేశామన్నారు. గ్రామాల్లో ఎక్కడా లోఓల్టేజీ సమస్య లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. ఎక్కడైనా లోఓల్టేజ్ సమస్య ఉంటే దానిని పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా స్థానికంగా గృహ వినియోగదారులతో పాటు ఆక్వా రైతులు కూడా అధికంగా ఉన్నారన్నారు. సాధారణ వినియోగదారులతో పాటు ఆక్వా రైతులు, పరిశ్రమలకు ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను యండగండి, అర్తమూరు, వాంద్రం, వెలివర్రు గ్రామాల్లో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే వీటి నిర్మాణాలు పూర్తి చేసి మరింత నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తామన్నారు. త్వరలోనే ఉండిలో ఆక్వా రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ప్రమాదాల నివారించే దిశగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మాధవరాజు, మండల వ్యవసాయాధికారి బి.సంధ్య పాల్గొన్నారు.

యువత అనైతిక చర్యలను విడనాడాలి

సాక్షి, భీమవరం: నవ భారత నిర్మాణంలో యువతదే కీలక పాత్ర అని డీఎస్పీ బండారు శ్రీనాథ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేజీఆర్ఎల్ కళాశాలలో శుక్రవారం ర్యాగింగ్, దిశ యాప్‌లపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ర్యాగింగ్, ఆడపిల్లలపై అత్యాచారాలు, డ్రగ్స్ వినియోగం వంటివన్నీ అనైతిక చర్యలని, యువతపై ఒకసారి చార్జిషీటు నమోదు చేస్తే జీవితం నాశనం అవుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చెరుకువాడ రంగసాయి, ప్రిన్సిపాల్ మెంటే హరినాథ్ బాబు, ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా కార్యదర్శి అరేటి రాణి, జిల్లా ఆర్గనైజర్ గంధం శ్రీదేవి, పీజీ డైరెక్టర్ తోట రామమూర్తి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జ్యోతి పాల్గొన్నారు.

వర్షపు నీటి మళ్లింపునకు చర్యలు



పొక్లెయిన్‌తో వర్షం నీరు మళ్లింపు పనులను పర్యవేక్షిస్తున్న హైమావతి, కృష్ణమోహన్

ఆకివీడు: భారీ వర్షాలకు కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని జగనన్న కాలనీలో నిలిచిన వర్షం నీటిని కచ్చా డ్రెయిన్ల ద్వారా బయటకు మళ్లిస్తున్నట్లు నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ ఆదేశాల మేరకు కాలనీలో ఇళ్ల నిర్మాణానికి బ్బందిగా ఉన్న వర్షం నీటిని బయటకు మళ్లించేందుకు నగర పంచాయతీ చర్యలు చేపట్టింది. కాలనీ ప్రాంతంలో శుక్రవారం వివిధ ప్రాంతాల్లో జేసీబీ ద్వారా కచ్చా డ్రెయిన్లు తవ్వి ముంపునీరు బయటకు పోయేందుకు చర్యలు తీసుకున్నారు. హైమావతి మాట్లాడుతూ లేఅవుట్‌లో ఇప్పటికే ముఖ్యమైన రెండు ప్రధాన రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, వీధుల్లోని రోడ్ల నిర్మాణం కూడా త్వరలో చేపడతామన్నారు. ఇప్పటికే విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. నగర పంచాయతీ కమిషనర్ జీ కృష్ణమోహన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాగేంద్ర, రమేష్ పాల్గొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

కాళ్ల: జువ్వలపాలెంలో పేకాటాడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఏజీఎస్ మూర్తి శుక్రవారం చెప్పారు. ఎస్సీ కార్యాలయానికి అందిన సమాచారం మేరకు జువ్వలపాలెంలో ఓ వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతుండగా, ఎస్సై సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.20.280 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఆకివీడు: దుంపగడప గ్రామానికి చెందిన గూడూరు జగన్‌మోహన్‌రావు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడి చేసి పట్టుకున్నారు. 500 కేజీల రేషన్ బియ్యాన్ని తన ఆటోలో అక్రమంగా కైకలూరు నుంచి ఆకివీడు తరలిస్తుండగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పట్టుకుని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు. డీటీ ఫిర్యాదు మేరకు ఎస్సై ఎస్.సత్యసాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి



చెరుకువాడలో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు



సిద్ధాపురం ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

ఉండి: మణిపూర్ రాష్ట్రంలో మత విద్వేషాలతో మారణహోమం సృష్టిస్తున్న దోషులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్రపాటి అనిత డిమాండ్ చేశారు. శుక్రవారం ఉండి మండలం చెరుకువాడ సీబీసీఎన్‌సీ చర్చి పేరిష్ లోని వివిధ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున ధర్నా, ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ఏస్.జార్జ్‌ముల్లర్ ప్రార్ధనలతో ప్రారంభమైన ఈ ర్యాలీకి అనిత ఆధ్వర్యం వహించారు. చెరుకువాడ నుంచి ఉండి తహసీల్దార్ కార్యాలయం వరకు ఆటోల ర్యాలీ నిర్వహించి ఉండిలో మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఒకే కన్న తల్లిబిడ్డల్లా హిందూ, ముస్లిం, క్రైస్తవులు దేశంలో ప్రశాంతంగా జీవిస్తుంటే అధికార దాహంతో కొందరు దుర్మార్గులు సృష్టిస్తున్న మరాణహోమాన్ని స్థానిక రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దేశంలో క్రైస్తవులకు రక్షణ కొరవడింది అని చెప్పేందుకు ఉదాహరణగా మణిపూర్ ఘటన కనిపిస్తోందన్నారు. దేశమంతా ఏకమై మణిపూర్ ఘటనలను ఖండిస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎంపీటీసీ చిగురుపాటి కృష్టాఫర్, వార్డు సభ్యుడు ఆకుల బిల్‌మోరియా, పాస్టర్ జార్‌ముల్లర్, గునుపూడి సునీల్, బొడ్డు నాగన్న, బందెల ప్రమీల, కొప్రపాటి ఆకాష్, లింగంపల్లి మరియమ్మ, కొప్రపాటి మేరీ, డొల్లా కుటుంబరావు, డొల్లా దయామణి పాల్గొన్నారు.

సిద్ధాపురంలో క్రైస్తవుల ర్యాలీ

ఆకివీడు: మణిపూర్ క్రైస్తవులకు దేశమంతా అండగా ఉందని మహిళా సమాఖ్య రాష్ట్ర డైరెక్టర్, జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణ కుమారి చెప్పారు. సిద్ధాపురంలో బాప్టిస్టు సంఘం, సీఆర్ గొల్ల జాన్‌విల్సన్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి ఆవరణ నుంచి ర్యాలీ నిర్వహించారు. అరుణకుమారి మాట్లాడుతూ మణిపూర్‌లో మైనార్టీగా ఉన్న క్రైస్తవులకు దేశ ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకూ ఆందోళనలు కొనసాగుతాయన్నారు. సీఆర్ జాన్ విల్సన్ మాట్లాడుతూ బాధితుల్ని ఆదుకోవాలని, దోషుల్ని కఠినంగా శిక్షించాలన్నారు. నిరాశ్రయిలకు వెంటనే ఆశ్రయం కల్పించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ చిట్టిబాబు, సంఘ పెద్దలు కర్ర అహరోన్, మద్దా సంసోన్, పసల యోహాన్, ఉచ్చుల చల్లయ్య రత్నం, మద్దిరాల ప్రభుదాసు, సెక్రటరీ అబ్రహం, కోశాధికారి సదర్ల జక్కరయ్య, కురేళ్ల పాలు పాల్గొన్నారు.